# చెప్పిందే చేస్తా.. చేసిందే చెప్తా..

**• కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

బాలానగర్, నవంబర్ 6 : చెప్పిందే చేస్తా..చేసిందే చెప్తా..అబద్ధం చెప్పడం అలవాటు లేదు అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం ఫతేనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్‌తో కలిసి ఫతేనగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలలో రోడ్ షో నిర్వహించారు. ఫతేనగర్ డివిజన్ పరిధిలోని కాలనీ సంఘాల ప్రతినిధులు, బస్తీ సంఘాల ప్రతినిధులను కలిసి తాను చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముందుగా మహిళలు మంగళహారతులతో హారతిచ్చి పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. భరత్‌నగర్‌కాలనీ సీనియర్ సిటిజన్స్‌తో సమావేశం, జేపీ నగర్, భరత్‌నగర్ వెజిటేబుల్ మార్కెట్ యూనియన్, హెచ్‌పీ రోడ్డు, ప్రభాకర్‌రెడ్డినగర్, శివశంకర్‌నగర్, ఎల్బీఎస్‌నగర్, ఇందిరాగాంధీపురంలో మసీద్ కమిటీ ఆధ్వర్యంలో, మోచిసంఘం, ఆల్విన్ సొసైటీ, ఆర్య వైశ్య సంఘం, సర్దార్ పటేల్‌నగర్, నేతాజీకాలనీ, లలో కాలనీ అసోసియేషన్లు, బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆయా కాలనీ, బస్తీసంఘాల నేతలు, సభ్యులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతు తెలియజేస్తుండడం సంతోషదాయకం అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి నాపై నమ్మకం ఉంచిన ప్రజల రుణాన్ని తీర్చుకుంటానని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే బాలానగర్‌లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కారానికి రూ. 387 కోట్ల నిధులు కేటాయింప జేసి ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టి పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కె. రాములు, కంచి భిక్షపతి, తిరుపతి, సుదర్శన్ రెడ్డి, సురేశ్‌నాయుడు, కన్నయ్య, సుధాకర్‌రెడ్డిలతో పాటు నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన మసీద్ కమిటీ సభ్యులు ఫతేనగర్ డివిజన్ పరిధి భరత్‌నగర్ మసీద్ కమిటీ సభ్యులు 50 మంది ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బీఆర్‌ఎస్‌లో పార్టీలో చేరాలని నిర్ణహించుకున్నట్లు మసీద్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



భరత్‌నగర్‌కాలనీ సీనియర్ సిటిజన్స్‌తో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ప్రభాకర్‌రెడ్డినగర్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మసీద్ కమిటీ సభ్యులు

# బీఆర్‌ఎస్‌కు భారీ మెజార్టీని అందిద్దాం

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మద్దతుగా కార్పొరేటర్లు, బీఆర్‌ఎస్ నేతల ప్రచారం**

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 6 : కేపీహెచ్‌బీ కాలనీని ఆదర్శవంతంగా అభివృద్ధి చేసిన మాధవరం కృష్ణారావుకు భారీ మెజార్టీని అందించాలని కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు ఓటర్లను కోరారు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్‌లో ఇంటింటికి ప్రచారం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, సురేశ్‌రెడ్డి, సత్యనారాయణరాజు, ధనలక్ష్మి, రేష్మ, రాజేశ్, సాయిశ్రీనివాస్, కట్టా నరసింగరావు, వెల్ఫేర్ అసోసియేషన్ నేతలున్నారు.

**కారు గుర్తుకు ఓటేద్దాం..**

కూకట్‌పల్లి గ్రామానికి చెందిన మాధవరం కృష్ణారావును మరోసారి గెలిపించుకునేందుకు కారు గుర్తుకు ఓటేయాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కోరారు. సోమవారం శేషాద్రినగర్‌లో ఇంటింటికి ప్రచారం చేశారు. కార్యక్రమంలో సంతోష్, ప్రభాకర్, బొట్టు విష్ణు తదితరులున్నారు.



కూకట్‌పల్లిలో కృష్ణారావు గెలుపు కోసం ప్రచారంలో కార్పొరేటర్ సత్యనారాయణ, బీఆర్‌ఎస్ పార్టీ నేతలు



కేపీహెచ్‌బీ కాలనీలో ఇంటింటికి ప్రచారంలో కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, బీఆర్‌ఎస్ పార్టీ నేతలు

**అభివృద్ధిని కొనసాగిద్దాం..**

బాలాజీనగర్‌లో అభివృద్ధిని కొనసాగించేందుకు బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని మాజీ కార్పొరేటర్ బాబూరావు అన్నారు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్, 5వ రోడ్డులలో ఇంటింటికి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ప్రభాకర్, పవన్, జి.జ్యోతి తదితరులున్నారు.

**ఇంటింటి ప్రచారం..**

అల్లాపూర్:కూకట్‌పల్లి ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావుకు మద్దతుగా మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ నిర్వహిస్తున్న ఇంటింటి ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభిస్తున్నది.

**బీఆర్‌ఎస్‌లో చేరిన యూత్ కాంగ్రెస్ నేతలు**

బాలానగర్ : బాలానగర్ డివిజన్‌కు చెందిన పలువురు యూత్ కాంగ్రెస్ నేతలు కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. సోమవారం వినాయక్‌నగర్‌లో కార్పొరేటర్ కార్యాలయంలో వారికి గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ .. యూత్ కాంగ్రెస్ నేతలు బండారి నవీన్‌గౌడ్ బృందం బీఆర్‌ఎస్‌లోకి రావడం సంతోషదాయకం అన్నారు. కార్యక్రమంలో బండారి నవీన్‌గౌడ్, చేర్చుకున్నారు.



కేపీహెచ్‌బీ కాలనీలో ప్రచారంలో
మాజీ కార్పొరేటర్ బాబూరావు, బీఆర్‌ఎస్ నేతలు



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న శ్రావణ్‌కుమార్



కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో
చేరిన యూత్ కాంగ్రెస్ నేతలు

# నాడు ట్రాఫికర్.. నేడు బేఫికర్

- కూకట్‌పల్లిలో 3 ఫ్లైఓవర్లు, 1 అండర్‌పాస్ నిర్మాణం
- లింక్ రోడ్డుతో తగ్గిన దూరభారం..
- త్వరలోనే వై జంక్షన్‌లో అండర్‌పాస్ బ్రిడ్జి



బాలానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 6 : ముంబై జాతీయ రహదారి పక్కన నగర శివారు ప్రాంతామైన కూకట్‌పల్లి.. హైటెక్‌సిటీ రాకతో శరవేగంగా అభివృద్ధి చెందింది. హైటెక్‌సిటీలో సాఫ్ట్‌వేర్ కంపెనీలు రావడం, ఉద్యోగ ఉపాధి కోసం దేశంలోని పలు ప్రాంతాల ప్రజలు నగరానికి వలస వచ్చారు. దీంతో కూకట్‌పల్లి ట్రాఫిక్ చిక్కుల్లో పడింది. కేపీహెచ్‌బీ కాలనీ, మూసాపేట, బాలానగర్ ప్రాంతాల్లో వాహనాల రద్దీ పెరిగిపోవడంతో గంటల కొద్ది నిరీక్షించాల్సిన వచ్చేది. కూకట్‌పల్లిలో ట్రాఫిక్ చిక్కులను తప్పించి వాహనదారులకు దూరభారాన్ని తగ్గించడమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం మూడోచోట్ల ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, మరోచోట అండర్‌పాస్ బ్రిడ్జిలను నిర్మించింది.

**మూడుచోట్ల ఫ్లైఓవర్ బ్రిడ్జిలు..**

- కేపీహెచ్‌బీ కాలనీ జేఎన్‌టీయూహెచ్ చౌరస్తా నుంచి హైటెక్‌సిటీకి వెళ్లే మార్గంలో నెక్సెస్‌మాల్ (రాజీవ్‌గాంధీ) చౌరస్తా వద్ద నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడేవి. ఈ సమస్య పరిష్కారం దిశగా రూ.84 కోట్లతో ఆరు వరుసలతో కూడిన ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించారు. రోడ్డుకిరువైపులా సర్వీస్ రోడ్లను అభివృద్ధి చేశారు. మరోవైపు రాజీవ్‌గాంధీ చౌరస్తాను ట్రాఫిక్ ఐల్యాండ్‌గా తీర్చిదిద్దగా ఈ చౌరస్తాలో ట్రాఫిక్ కష్టాలన్నీ తీరాయి.
- కేపీహెచ్‌బీ నుంచి హైటెక్‌సిటీకి రాకపోకలు సాగించాలంటే కాలనీ 4, 7వ ఫేజ్‌ల చివరన రైల్వే పట్టాలు దాటాలి. ఈ పట్టాలు దాటేందుకు 1 ఫ్లైఓవర్‌తో పాటు ఒకే వాహనం వెళ్లిగలిగే చిన్న అండర్‌పాస్ బ్రిడ్జి ఉండేది. నిత్యం లక్షలాది వాహణాలు రాకపోకలు సాగిస్తుండగా గంటల కొద్ది ట్రాఫిక్ ఇబ్బందులు కలిగేవి. ట్రాఫిక్ ఇక్కట్లను తొలగించేందుకు కాలనీ 7వ ఫేజ్ సమీపంలో రూ.64 కోట్లతో రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జిని అందుబాటులోకి తేవడంతో ఈ మార్గంలో ట్రాఫిక్ చిక్కులు తొలిగాయి.
- కేపీహెచ్‌బీ కాలనీ హైటెక్‌సిటీ మార్గంలోని ఫ్లైఓవర్, అండర్‌పాస్ బ్రిడ్జిల గుండా లక్షలాది వాహనాలు వెళ్తుండడంతో హైటెక్‌సిటీ చౌరస్తాపై ట్రాఫిక్ ఒత్తిడి పెరిగింది. దీనికి ప్రత్యామ్నాయంగా బాలాజీనగర్ కైత్లాపూర్ నుంచి మాదాపూర్ వరకు రూ.135 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మించారు.
- బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా అంటేనే ఒకప్పుడు వాహనదారులు బెంబేలెత్తేవారు. గంటల తరబడి వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయేవి. ఈ సమస్యను అధిగమనించేందుకు ప్రభుత్వం రూ.390 కోట్లతో ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించింది. ఫ్లైఓవర్‌కు ఇరువైపులా సర్వీస్ రోడ్లు, జంక్షన్‌ను అభివృద్ధి చేయడంతో నేడు వాహనదారులు హాయిగా ఈ బ్రిడ్జిపై నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఐదేండ్ల క్రితం ఈ చౌరస్తాను చూసినవారు నేడు ఆ చౌరస్తా అభివృద్ధిని చూస్తే ఇదికదా అభివృద్ధి అని సంతోషపడుతున్నారు.
- ఫతేనగర్ బేగంపేట రోడ్డులో రూ.60 కోట్లతో ఫ్లైఓవర్ బ్రిడ్జి, బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా నుంచి సనత్‌నగర్ మార్గంలో రూ.40 కోట్లతో ఫ్లైఓవర్ బ్రిడ్జిలను నిర్మించే పనులు సాగుతున్నాయి.
- కూకట్‌పల్లి అంబేద్కర్ వై జంక్షన్‌లో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించే దిశగా రూ.135 కోట్లతో అండర్‌పాస్ బ్రిడ్జిని నిర్మించేందుకు పనులను చేపట్టనున్నారు.

## కూకట్‌పల్లిలో 3 నామినేషన్లు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 6 : కూకట్‌పల్లి నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచేందుకు మరో 3 నామినేషన్లు దాఖలైనట్లు ఆర్వో టి.శ్యాంప్రకాశ్ తెలిపారు. సోమవారం మండే సుధాకర్ యాదవ్, చాలిక పార్వతి, చాలిక చంద్రశేఖర్ లు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. ఇప్పటి వరకు ఐదుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు.

## బీఆర్‌ఎస్‌నేత గుండెపోటుతో మృతి..

అల్లాపూర్,నవంబర్6: అల్లాపూర్ డివిజన్ రాజీవ్‌గాంధీనగర్ బీ–బ్లాక్ అధ్యక్షుడు బీఆర్‌ఎస్ సీయయర్ నాయకుడు అశు సోమవారం గుండెపోటు తో మృతి చెందాడు. ఈ విషయం తెలుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాజీవ్‌గాంధీనగర్ లోని ఆశు నివాసానికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించి కుంటుంబ సభ్యులను పరామర్శించారు.